ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 63 | పేజీలు: 5 | వెల: రూ.3/- | ఆదివారం 15 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# పదేళ్ల తర్వాత ఫిలిం అవార్డుల ప్రధానం



### హైటెక్స్‌లో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం
### తరలివచ్చిన తెలుగు తారా లోకం
### అల్లు అర్జున్, బాలకృష్ణలకు అవార్డులు అందజేసిన సీఎం రేవంత్

హైదరాబాద్, జూన్ 14 (ప్రభాత ఉదయం)

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అంద చేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ..మిగతా 2లో




## డబ్ల్యూటీసీ విజేతగా
# సౌతాఫ్రికా

### 27 ఏళ్ల కల సాకారం
### 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు
### మార్క్రామ్ కీలక ఇన్నింగ్స్

దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు.



## భగ్గుమన్న పశ్చిమాసియా

### ఇజ్రాయెల్, ఇరాన్‌తో భారత్ చర్చలు!
### ఇజ్రాయెల్, ఇరాన్ విదేశాంగ మంత్రులతో మాట్లాడిన జైశంకర్

న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఇరుదేశాల విదేశాంగ ..మిగతా 2లో



## బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయ్

### రామ్మోహన్‌నాయుడు
### కేంద్ర హెూంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీ ఏర్పాటు
### 3 నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు.
భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల ..మిగతా 2లో

## సమస్యల పరిష్కారం కోసం గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం స్ఫూర్తిదాయకం



3

### తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా..
## చంద్రబాబు ప్రభుత్వమా: హరీశ్‌రావు



న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)

కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకు పోవడానికి బనకచర్ల అలాంటిదేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది : ఏపీ సర్కారు ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ..మిగతా 2లో



## ఆధార్ యూజర్లకు గుడ్‌న్యూస్

### మరోసారి అప్‌డేట్ గడువు పొడిగించిన ఉడాయ్..!

న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)

దేశంలోని కోట్లాది మంది ఆధార్ కార్డ్ యూజర్లకు ఉడాయ్ మరోసారి భారీ ఉపశమనం కలిగించింది. ఆధార్ కార్డులోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో ..మిగతా 2లో

## నీట్ యూజీ ఫలితాలు విడుదల

### సత్తా చాటిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు
### తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్‌కు 18వ ర్యాంకు
### ఏపీకి చెందిన దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంకు



న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)

దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ ఫలితాలు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా 22లక్షల 9వేల 318 మంది పరీక్షలు రాయగా12లక్షల 36వేల 531 మంది అర్హత ..మిగతా 2లో

## టాటా సంస్థకు ఐఏఎం లేఖ

### ఆర్థిక సాయం అందించాలంటూ!
### విమాన ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారికి
### పరిహారం అందించాలంటూ ఐఎంఏ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 14 (ప్రభాత ఉదయం)



అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బీజే మెడికల్ కాలేజీలోని విద్యార్థులు కొందరు చనిపోగా, మరికొందరు గాయపడ్డారు. అయితే మరణించిన విద్యార్థులతో పాటు క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని టాటా సన్స్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు టాటా సన్స్ చైర్మన్ ..మిగతా 2లో

# పదేళ్ల తర్వాత ఫిలిం అవార్డుల ప్రధానం





మొదటి పేజీ తరువాయి...

ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

# భగ్గుమన్న పశ్చిమాసియా

మొదటి పేజీ తరువాయి...

మంత్రులతో తాజా పరిస్థితులపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ నుంచి తనకు కాల్ వచ్చిందని ఎక్స్‌లో జైశంకర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించినట్లు పేర్కొన్నారు. మరో పోస్ట్‌లో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితో కూడా తాజా పరిస్థితిపై చర్చించినట్లు తెలిపారు.

### మోదీ ఇజ్రాయెల్ ప్రధాని ఫోన్‌కాల్

ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతను త్వరగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇరాన్‌పై దాడులు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోన్‌లో మాట్లాడారు. నెతన్యాహు నుంచి ఫోన్ వచ్చిందని, అక్కడి పరిస్థితిని వివరించినట్లు అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇరాన్‌పై తమ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు మద్దతు కూడగట్టేందుకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, మోదీతో పాటు పలు దేశాల నేతలతో ఫోన్లో మాట్లాడారు.

### తీవ్రంగా ఖండించిన ప్రపంచ దేశాలు

మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణలపై స్పందించిన ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఇరుదేశాలకు హితవుపలికాయి. కాల్పుల విరమణ పాటించాలని పిలుపునిచ్చాయి. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగిపోవడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. పరిస్థితుల్ని జాగ్రత్తగా గమనిస్తున్నామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. దౌత్య పద్ధతుల్లో ఉద్రిక్తతల్ని తగ్గించుకోవాలని ఇజ్రాయెల్, ఇరాన్‌లను అభ్యర్థించింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడిని రష్యా తీవ్రంగా ఖండించింది. ఇరాన్ ఎలాంటి కవ్వింపు చర్యలకూ పాల్పడకున్నా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిందని రష్యా ఆరోపించింది. ప్రపంచ శాంతికి భంగం కలిగించే ఈ ఘటనను అంతర్జాతీయ సమాజం చూస్తూ ఊరుకోలేదని రష్యా పేర్కొంది. ఇరుదేశాలూ సంయమనం పాటించాలని కోరింది.

ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సౌదీఅరేబియా పేర్కొంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి ఏమాత్రం సమర్థనీయం కాదని పాకిస్థాన్ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైనికాధికారులు మృతి చెందడంపై లెబనాన్‌కు చెందిన హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ సంతాపం తెలిపింది. ఇజ్రాయెల్ దాడిని ఖండించిన హెజ్బొల్లా తాజా ఘర్షణలో ఇరాన్‌తో చేతులు కలుపుతున్నట్లు మాత్రం ప్రకటించలేదు.

# ఆధార్ యూజర్లకు గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి...

జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆధార్ అప్‌డేట్‌కు చివరి తేదీ జూన్ 14 వరకు ఉండేది. కానీ, దాన్ని జూన్ 14 2026 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఉడాయ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దాంతో యూజర్లు మరో సంవత్సరం పాటు ఆధార్ తమ వివరాలను అప్‌డేట్ చేసుకునే సదుపాయం లభించనున్నది. ఈ నిర్ణయంతో లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఉడాయ్ పేర్కొంది. ఆధార్‌ను ఎవరైనా యూజర్లు తమ తాజా సమాచారంతో అప్‌డేట్ చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్లను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు వీలుంది. ప్రస్తుతం ఉన్న డేటాలో ఏవైనా మార్పులుంటే చేసుకునేందుకు ఉడాయ్ అవకాశం కల్పిస్తున్నది. ఇందులో భాగంగా యూజర్లు అడ్రస్‌ను ఉచితంగా మార్చుకోవచ్చు. వాస్తవానికి వివాహం జరిగిన వారు.. వలస వెళ్లేవారు.. ఉద్యోగరీత్యా వివిధ చోట్లకు వెళ్లేవారు చిరునామా మారుతూ వస్తుంటుంది. ఈ క్రమంలో వీరికి ఉడాయ్ నిర్ణయంతో వీరందరికీ ఎంతో ఉపయోకరంగా ఉండనున్నది. వాస్తవానికి ఆధార్ తీసుకొని పదేళ్లు పూర్తయిన వారంతా తప్పనిసరిగా తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని ఉడాయ్ సూచించిన విషయం తెలిసిందే. గతంలో ఈ ప్రక్రియ కోసం ఆధార్ కేంద్రాల్లో రూ.50 వసూలు చేసే వారు. అదే అవకాశాన్ని ఆన్‌లైన్‌లో ఉచితంగా చేసుకునేందుకు ఉడాయ్ వీలుకల్పిస్తున్నది.

### ఆధార్‌ను అప్‌డేట్ చేయడం ఇలా..

మొదట ఉడాయ్ అధికారిక వెబ్‌సైట్ %ఎుయుఎస్తుయుతీ.బఱఖుఱ.స్త్రశీఙ.ఱఅ%లోకి లాగి కావాలి. మొదట మీ ఆధార్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. మీ ఆధార్ ఎన్‌రోల్ సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేసి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. లాగిన్ అయ్యాక మీ ఆధార్ వివరాలు కనిపిస్తాయి. వివరాలు అన్నీ సరైనవా కాదా చూసుకోవాలి. ఏవైనా తప్పులుంటే మార్పులు చేసుకోవాలి. వివరాలు అన్నీ సరిగ్గా ఉంటే నెక్స్ట్ బటన్‌పై క్లిక్ చేయాలి. అయితే, ఏవైనా మార్పులు ఉంటే.. అందుకు సంబంధించిన వివరాలను మార్చుకొని.. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసి తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి. అప్‌డేట్ చేసిన తర్వాత 14 అంకెల రిక్వెస్ట్ పిన్ నంబర్ వస్తుంది. ఈ నంబర్ సహాయంతో ఎప్పటికప్పుడు మీ ఆధార్ అప్‌డేట్ వివరాలను చెక్ చేసుకునేందుకు వీలుంటుంది.

## బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత

# అన్ని విషయాలు తెలుస్తాయ్

మొదటి పేజీ తరువాయి...

పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.

### ఘటనపై దర్యాప్తు జరుగుతోంది : రామ్మోహన్ నాయుడు

"దేశంలో మనకు చాలా కఠినమైన భద్రతా ప్రమాణాలు ఉన్నాయి. విమాన ప్రమాదం జరిగిన తర్వాత బోయింగ్ 787 సిరీస్ విమానాలను విస్తృతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని మేము భావించాము. బోయింగ్ 787 విమానాల కోసం విస్తృత నిఘా చేయాలని డీజీసీఏ కూడా ఆదేశించింది. ఈ రోజు మన భారతీయ విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 విమానాలు ఉన్నాయి. వాటిలో 8 విమానాలను ఇప్పటికే తనిఖీ చేశాం. మిగతా వాటిని త్వరలో తనిఖీ చేస్తాం. విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతుంది. త్వరలో నివేదిక వస్తుంది. అప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రతిదాన్ని ఎటువంటి సంకోచం లేకుండా మెరుగుపరుస్తాం" - రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి

### 'డీఎన్ఏ పరీక్ష తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాలు'

విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని ఎయిర్ ఇండియాకు సూచించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు



అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథనాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు.

### 'ప్రమాదంలో నా తండ్రిని కోల్పోయారు- ఆ బాధ నాకు తెలుసు'

"అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది. గత రెండు రోజులు చాలా కష్టంగా గడిచాయి. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నేను కూడా వ్యక్తిగతంగా నా తండ్రిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయాను. కాబట్టి కొంతవరకు విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలను. సంఘటన గురించి తెలిసిన వెంటనే షాకయ్యాను. వెంటనే వ్యక్తిగతంగా ఘటనాస్థలికి చేరుకున్నాను. అప్పటికే గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేస్తోంది. శిథిలాల నుంచి బ్లాక్ బాక్స్ ను తిరిగి పొందడం దర్యాప్తు ప్రక్రియకు కీలకం." అని రామ్మోహన్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### 'దర్యాప్తులో పురోగతి- బ్లాక్ బాక్స్ లభ్యం'

విమానాల ప్రమాదాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఏర్పడిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపడుతోందని రామ్మోహన్ నాయడు తెలిపారు. ఏఏఐబీ ద్వారా జరుగుతున్న సాంకేతిక దర్యాప్తు నుంచి ఒక ముఖ్యమైన పురోగతి ఏంటంటే, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బ్లాక్ బాక్స్ ను ఘటనాస్థలి నుంచి స్వాధీనం చేసుకోవడమేనన్నారు. బ్లాక్ బాక్స్ ను డీకోడ్ చేసిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందన్నారు. బ్లాక్ బాక్స్ లో ఏముందో తెలుసుకునేందుకు తామూ ఆతృతగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.

### '650 అడుగుల ఎత్తులో కూలిన విమానం'

అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా పేర్కొన్నారు. "గురువారం మధ్యాహ్నం 1.39 గంటలకు పైలట్ అహ్మదాబాద్ ఏటీసీకి మేడే కాల్ ఇచ్చారు. అంటే పూర్తి అత్యవసర పరిస్థితి అని తెలియజేశారు. ఏటీసీ ప్రకారం విమానాన్ని సంప్రదించడానికి ప్రయత్నించినప్పుడు అటు నుంచి ఎటువంటి స్పందన రాలేదు. సరిగ్గా 1 నిమిషం తర్వాత ఈ విమానం ఎయిర్ పోర్టు నుంచి 2 కి.మీ దూరంలో ఉన్న మేఘానినగర్ లో కూలిపోయింది. అప్పుడు విమానాన్ని నడుపుతున్న పైలట్లు కెప్టెన్ సుమిత్ సభర్వాల్, క్లైవ్ సుందర్. బోయింగ్ 787 విమానానికి ప్రమాదాల చరిత్ర లేదు. ఈ దుర్ఘటనకు ముందు ఎటువంటి ప్రమాదం లేకుండా పారిస్-ఢిల్లీ-అహ్మదాబాద్ సెక్టార్ ను పూర్తి చేసింది. ప్రమాదం కారణంగా మధ్యాహ్నం 2.30 గంటలకు అహ్మదాబాద్ రన్ వేను మూసివేశాం. అన్ని ప్రోటోకాల్ లను పూర్తి చేసిన తర్వాత సాయంత్రం 5 గంటలకు పరిమిత విమానాల కోసం ఓపెన్ చేశారు. " అని సమీర్ మీడియా బ్రీఫింగ్ లో వెల్లడించారు.

## తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా..

# చంద్రబాబు ప్రభుత్వమా

మొదటి పేజీ తరువాయి...



నిద్రపోతోందని హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.

కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని హరీశ్‌రావు అన్నారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా ఇదీ ఢిల్లీ పాలకుల వైఖరని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి - బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా తాము మద్దతిస్తామని అన్నారు.

వెంటనే సుప్రీంను ఆశ్రయించాలి : రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా లేక చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తున్న ప్రభుత్వమా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోదావరి -బనకచర్లపై అఖిలపక్షంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి బనకచర్ల గురించి అడగాలని హరీశ్‌రావు కోరారు.

# నీట్ యూజీ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

సాధించినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది.

రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్‌కు రెండో ర్యాంక్, మహారాష్ట్రకు చెందిన కృషంగ్ జోషికి మూడో ర్యాంక్ వచ్చింది. ఢిల్లీకి చెందిన అవికా అగర్వాల్‌కు మహిళల విభాగంలో తొలి ర్యాంకు దక్కింది.

నీట్-ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తాచాటారు. తెలంగాణ నుంచి 41వేల 584 మంది విద్యార్థులు, ఏపీ నుంచి 36వేల 776 మంది విద్యార్థులు అర్హత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్‌కు 18వ ర్యాంకు వచ్చింది. ఏపీకి చెందిన దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంకు దక్కింది. తెలంగాణకు చెందిన షణ్ముఖ్ నిషాంత్‌కు 37, మంగారి వరుణ్‌కు 46, యంద్రపాటి షణ్ముక్‌కు 48వ ర్యాంకు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌కు కొడవటి మోహిత్ శ్రీరామ్‌కు 56వ ర్యాంకు, దేసిన సూర్యచరణ్‌కు 59, పొదిలపు అవినాశ్‌కు 64వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్‌కు 70వ ర్యాంకు వచ్చింది.తుమ్మూరి శివ మణిదీప్‌కు 92వ ర్యాంకు దక్కింది. తెలంగాణకు చెందిన బిదీష మాఝి 95వ ర్యాంక్ సాధించింది. విద్యార్థుల ఈ-మెయిల్‌కు స్కోర్‌కార్డులు పంపుతున్నారు. విద్యార్థులు వ్యక్తిగత లాగిన్ ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశం కల్పించారు.

# టాటా సంస్థకు ఐఏఎం లేఖ

మొదటి పేజీ తరువాయి...

ఎన్.చంద్రశేఖరన్‌కు లేఖ రాసింది.

'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు, గాయపడిన విద్యార్థులకు పరిహారం, సహాయాన్ని అందించాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం" అని ఐఏఎం లేఖలో పేర్కొంది. ప్రయాణికులు, సిబ్బందితో పాటు ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం అందిస్తామని టాటా గ్రూప్ ఇది వరకే ప్రకటించింది. ఆ పరిహారాన్ని చనిపోయిన విద్యార్థులకు కూడా వర్తింపచేయాలని ఐఎంఏ విజ్ఞప్తి చేసింది.

బ్రిటన్ జాతీయుల కోసం అహ్మదాబాద్‌లో యూకే రిసెప్షన్ సెంటర్

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 53 మంది బ్రిటన్ జాతీయులు మరణించిన విషయం తెలిసింది. అయితే బాధిత కుటుంబాలు, స్నేహితులకు సహాయాన్ని అందించడానికి భారత్‌లోని బ్రిటిష్ హైకమిషన్ విమానాశ్రయానికి సమీపంలోని రిసెప్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ రిసెప్షన్ సెంటర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని హైకమిషన్ ట్వీట్ చేసింది.

గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 242 మంది ప్రయాణికులతో అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం కూలిపోగా అందులోని 241 మంది చనిపోయారు. చనిపోయిన వారిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిషర్స్, ఒక కెనడియన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు

మొదటి పేజీ తరువాయి...

తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశం మరోమారు వివాదాస్పదమైంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని, దీనిని తక్షణమే అడ్డుకోవాలని ఆయన ఆ లేఖలో కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ఈ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు, గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సాధ్యసాధ్యతల నివేదిక (పీఎఫ్ఆర్)కు కేంద్రం ఇంకా ఆమోదం తెలపకముందే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీపీఆర్ ఎలా అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పించకుండా ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి టెండర్లు పిలవకుండా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా మంత్రి ఉత్తమ్ తన లేఖలో కేంద్రాన్ని కోరారు.

# సమస్యల పరిష్కారం కోసం
# గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం స్ఫూర్తిదాయకం





**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి**
**వంద రోజుల సుదీర్ఘ కార్యక్రమంలో ఎన్నో సమస్యల గుర్తింపు**
**బీఆర్ఎస్ శ్రేణుల పని తీరును అభినందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

రాజేంద్రనగర్,జూన్14(ప్రభాత ఉదయం)సమస్యల పరిష్కారం కోసం గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. ధన్యవాదములు కాలనీ అసోసియేషన్ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని ప్రారంభించి 100 రోజుల సుదీర్ఘ కాలంలో అనేక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన పార్టీ శ్రేణులను మాజీ మంత్రి సబితా రెడ్డి అభినందించారు.గుడ్ మార్నింగ్ మణికొండ 100 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా సీతారాం ధూళిపాళ నిర్వహించిన కార్యక్రమానికి శనివారం అల్కాపూర్ టౌన్షిప్ ది సెలబ్రేషన్స్ హాల్ కు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..భారత రాష్ట్ర సమితి నాయకులు,కార్యకర్తలు తలపెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిందని ఆశాభావం వ్యక్తం చేశారు.మరిన్ని సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని,త్వరలోనే సమస్యల పరిష్కారం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ..గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని గత మార్చి 3 న మొదలుపెట్టి ప్రజల వద్దకు చేరుకుని వారితో మమేకమై పరిష్కారం లేని దీర్ఘకాలిక పౌర సంబంధిత సమస్యలు తెలుసుకొన్న సారాంశంలో మణికొండలో గత 5 సంవత్సరాలు కాంగ్రెస్,బీజేపీ ఆధ్వర్యంలోని మున్సిపల్ కౌన్సిల్ అనేక ముఖ్యమైన అంశాలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అభిప్రాయం వ్యక్తంచేశారు.ప్రజలతో జరిగిన పరస్పర చర్యల్లో 95 శాతం మంది ప్రజలు సానుకూలంగా స్పందించారన్నారు.తమ ప్రయత్నాలను అభినందించినట్లు వివరించారు.మణికొండ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైన అంశాల్లో ముఖ్యంగా 2019 లో రూ.45 లక్షలతో పునాది రాయి వేసిన అంబేద్కర్ భవన్‌పై ఎలాంటి చర్యలేదు,ఇది భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తైన సంవత్సరం కాబట్టి బాబాసాహెబ్‌కు అవమానకరమన్నారు. పుప్పాలగూడ గ్రామం నుండి శ్మశానవాటికకు వెళ్లే పాత రోడ్డు ఒక బిల్డర్ ఆక్రమించుకోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదన్నారు.మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ,తిరుమల హిల్స్,పంచవటికాలనీ మొదలైన చోట్ల ఖాళీ స్థలాలు పరిరక్షించడంలో ఎటువంటి చర్య లేదన్నారు.తిరుమల హిల్స్‌లో హైడ్రా అధికారులను సంప్రదించిన తర్వాతే రికవర్ చేయగలిగారన్నారు.అలాగే హై టెన్షన్ వైర్ లైన్ల కింద వెంకటేశ్వరకాలనీ రోడ్డుకీ చర్య లేదన్నారు.ట్రయల్స్ దగ్గర హై టెన్షన్ వైర్ లైన్ల కింద బాక్స్ డ్రైన్ కమ్ రోడ్డు పైన చర్య లేదన్నారు.పుప్పాలగూడలో ధోబీ ఘాట్ అభివృద్ధిపై రూ.2 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు.బుల్కాపూర్ నాలా,పాండెన్ వాగు నాలకు సంబంధించి దుర్వాసన,దోమల సమస్యను నివారించేందుకు ఎటువంటి చర్య లేదన్నారు.గత సంవత్సరం వరకు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో రోడ్డు మరమ్మత్తులపై ఎటువంటి చర్య లేదని,రోడ్ వెడల్పు పనులపై చర్యలు లేవన్నారు.అక్రమ నిర్మాణాలపై ఎటువంటి నియంత్రణ చర్య లేదన్నారు.ప్రాపర్టీ ట్యాక్స్ పెంపు అంశంపై కౌన్సెల్ లో ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదన్నారు. మణికొండ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా 40 హైరైజ్ అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో సమగ్ర డ్రెయినేజ్ ప్రణాళికపై ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదన్నారు.నీటి రిజర్వాయర్లు 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించబడ్డప్పటికీ,వాటిని వినియోగంలోకి తేవడంలో ఎటువంటి చర్య లేదన్నారు.పరిశుభ్రత కార్మికుల జీతాలు,ఉద్యోగుల సంఖ్య,జీవన ప్రమాణాలు పెంచే దిశగా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు.వీధి శునకాలకి ఆశ్రయం కల్పించే హోం ఏర్పాటుపై ఎటువంటి చర్య లేదన్నారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు లేవన్నారు.విద్యుత్ సరఫరాకు ఉన్న డిమాండ్‌ను ప్రాజెక్ట్ చేయడంలో మున్సిపాలిటీ విఫలమైందన్నారు.ప్రజల కోసం,ముఖ్యంగా మహిళల కోసం పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటులో సరైన చర్యలు లేవన్నారు.స్ట్రీట్ వెండర్ల చట్టం 2014 అమలులో ఎటువంటి పురోగతి లేదన్నారు.ఫలితంగా వీరికి జీవన ప్రమాణాల్లో ఎటువంటి మెరుగుదల లేదన్నారు.రెడీ మిక్స్ కాంక్రేట్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు అమలు లోనూ,వారి ట్రక్కుల రాకపోకల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణలోనూ మున్సిపాలిటీ విఫలమైందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.అనంతరం సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంస్థాగత ఖాళీలను భర్తీ చేశారు.

# నేడు గగన్ పహాడ్, కాటేదాన్, షాపూర్‌లలో
# విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్/శంషాబాద్, జూన్ 14(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని జై భవాని పరిధిలో ఉదయం 9:30 నుండి 12:30 వరకు సత్తమరాయి పారిశ్రామిక వాడ, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 12:30 వరకు మెట్రో మాల్ విద్యుత్ ఫిట్టర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5: 50 వరకు, పిలికాన్ రబ్బర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి 5:30 వరకు, మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు వెంకటేశ్వర కారని, శ్రీరామ్ కాలనీ, బుద్వేల్, పూజా గల్లి ప్రాంతాలలో నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కాటేదాన్ విద్యుత్తు సబ్ స్టేషన్ ఒకటి, రెండు, మూడు, 4, 5, 6, గంగోత్రి ఫ్రీడమ్ పరిధిలో గల ప్రాంతాలైన కాటేదాన్ పారిశ్రామిక వాడ, సాయిబాబా నగర్, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు దుర్గా మాత , మురళి హోటల్, సిటిజన్ కాంత, నేతాజీ నగర్, శ్రీరామ్నగర్ పరిధిలో గల ప్రాంతాలైన కాటేదాన్ పారిశ్రామిక వాడ, నేతాజీ నగర్ కొత్త ప్రాంతం, శ్రీరామ్ నగర్ కొత్త ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలా అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రేష్ రెడ్డి తెలిపారు. గండిగూడ ఏజీఎల్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వచ్చింతల విద్యుత్ పరిధిలో గల బూర్గుగడ్డ తాండ, ముచ్చింతల, గచ్చి బాయ్ తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



సీఎం రేవంత్ రెడ్డి తో పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్

రాజేంద్రనగర్/ బుద్వేల్, జూన్14(ప్రభాత ఉదయం) రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో రాజేంద్రనగర్ సర్కిల్ చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితుల సందర్భంగా మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సానెం శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేం ద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడానికి పనిచేయాలని సూచించారని సానెం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి బాటలు వేయాలన్నారని అన్నారు. కాం గ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నాయకులకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అన్ని విషయాల పై దృష్టి సారించి సరైన నాయకులకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే భాగ్యం లభించడం సంతోషకరమని. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటు ముందుకు సాగాలన్నారని సానెం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నేడు హైదర్‌గూడలో మెగా హెల్త్ క్యాంపు

బుద్వేల్, జూన్ 14(ప్రభాత ఉదయం): ఈ నెల 15న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి హైదర్ గూడ స్వామీ వివేకానంద యూత్ అసోసియేషన్, ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో మైత్రి హస్పిటల్ వారి సహకారంతో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. పరిసర బస్తీల కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి, అప్పారెడ్డిగూడెం భీమయ్య, బుడిగెల బాబురావు, మెక్కొండ ప్రేమ్ రాజ్, వర్కాల చందు లు

## ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన ఆత్మీయ మిత్రులు

**బుద్వేల్, జూన్ 14 (ప్రభాత ఉదయం) : ఫాదర్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన పాత్రికేయ మిత్రులు శనివారం రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేశారు.**




## ఘనంగా బీఆర్ఎస్ కార్యకర్త మాచర్ల చిరంజీవి జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్,జూన్14(ప్రభాత ఉదయం) తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ నాయకుడు మాచర్ల చిరంజీవి నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆకాంక్షించారు.శనివారం మాచర్ల చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో చిరంజీవి చేత కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...చిరంజీవి తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా పని చేశారని గుర్తు చేశారు.అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా,రాముయాదవ్,రాజేష్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం,జగదీష్,వెంకటరమణ,ప్రదీప్,ఉప్పల్ శ్రీనివాస్,అశోక్ కుమార్,కార్తీక్ ముదిరాజ్, సునీల్,జనార్ధన్,మల్లేష్,రవి బొంబాయి,ప్రవీణ్,సన్నీ,రమేష్,రిషి,తదితరులు పాల్గొన్నారు.



జన్మదినం జరుపుకుంటున్న టీఆర్ఎస్ కార్యకర్త చిరంజీవి చేత కేకు కట్ చేపిస్తున్న డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్



మంచర్ల చిరంజీవి చేత కేక్ కట్ చేయిస్తున్న బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్

## మంచర్ల చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు

బుద్వేల్, జూన్ 14(ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ నాయకుడు, వినాయక్ నగర్ కాలనీ కి చెందిన మంచర్ల చిరంజీవి జన్మదినం సందర్భంగా శనివారం ఆయన చేత బీ ఆర్ ఎస్ నాయకులు కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచర్ల చిరంజీవి కి నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేష్ యాదవ్, ఎడ్లక్కాడి సూర్యం, కొంపల్లి జగదీష్, వెంకటరమణ, ప్రదీప్, ఉప్పల్ శ్రీనివాస్, ఎస్ .అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, సునీల్, జనార్ధన్, మల్లేష్, రవి, బొంబాయి ప్రవీణ్, సన్నీ, రమేష్ , రిషి తదితరులు పాల్గొన్నారు.




# రాజేంద్రనగర్ నియోజకవర్గం
# బిఆర్ఎస్ హయంలో ప్రగతి


మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు లక్ష్మణరావుకు నియామక పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి


నూతన ఉపాధ్యక్షులు అందే లక్ష్మణరావు


మున్సిపాలిటీ టీఆర్ఎస్ నూతన కార్యవర్గం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షునిగా అందె లక్ష్మణ్ రావు నియామకం

మణికొండ,జూన్14(ప్రభాత ఉదయం) రాష్ట్ర సాధనలో కేసీఆర్ తో కలిసిన పోరాడిన ప్రతి ఒక్కరినీ బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై తొలి, మలి ఉద్యమాల్లో పాల్గొన్న కరడు గట్టిన తెలంగాణ వాది,సమాజ సేవకుడుగా పని చేస్తున్న అందె లక్ష్మణ్ రావును బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ...సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో, సేవయే పరమావధిగా,ప్రజా సంక్షేమ ఆశయంతో, ప్రజల హక్కుల సాధనకై పని చేశారన్నారు.కలం అస్త్రమై,సత్యం శక్తియై,న్యాయం నేస్తమై, సమాజానికి దారియై,గొంతు గళమై,ప్రజా సంక్షేమ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా అందె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ...తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి,స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళలకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాహితమే నా జీవితాశయం: ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,జూన్14(ప్రభాత ఉదయం) ప్రజాహితమే నా జీవితాశయం అని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వార్డ్ 8,9,10,11వ వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా శ్రమించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గం పరిధిలో ప్రజలకు సంక్షేమం,అభివృద్ధిని చేరువ చేస్తామన్నారు.పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకు అందించేలా కృషి చేస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేవాలని పరిష్కరించడం




బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

జరుగుతుందన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు వివరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని,సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో చర్చించి వాటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,మహిళలు,కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ, జూన్ 14 (ప్రభాత ఉదయం): జిల్లాలోని దేవరుప్పుల మండలం కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌడూరు గ్రామాలలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన 35 లక్షల రూపాయలు, సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శంకుస్థాపనలు చేశారు. కోలుకొండ గ్రామానికి రూ. 12 లక్షలు, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి రూ. 8 లక్షలు, చౌడూరు గ్రామానికి రూ. 15 లక్షలు, మొత్తం 35 లక్షలు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ప్రతి ఒక్క గ్రామంలో మౌలిక వసతులు, రహదారి వ్యవస్థ, పారిశుధ్య వాతావరణం మెరుగుపడాలని మా సంకల్పం. రోడ్లు, డ్రైనేజీలు వలన




అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయి. కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌడూరు గ్రామాల ప్రజలకు తగిన రహదారి, మురుగునీటి పారుదల వసతులు అందించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయ న్నారు. ప్రతి రూపాయి ప్రజల అవసరాల కోసం ఖర్చవ్వాలి. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కొనసాగుతున్న నా ప్రయాణానికి మీ అందరి సహకారం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనులకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభివృద్ధి దిశగా చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ జూన్ 14, (ప్రభాత ఉదయం బ్యూరో): ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా వరంగల్ నగరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐఎంఏ కాన్ఫరెన్స్ హాల్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని కలెక్టర్ అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ,యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# ఎనిమిదంతస్థుల భవనంపై నుంచి పడి ఓ కార్మికుడు మృతి


8వ అంతస్తు నుంచి కింద పడి మరణించిన ఆశారాం సాహు

బుద్వేల్, జూన్ 14(ప్రభాత ఉదయం) : నిర్మాణంలో ఉన్న ఎనిమిది అంతస్థుల భవనంపై నుంచి పడి చత్తీశ్ ఘడ్ కు చెందిన ఆశారాం సాహు (23) అనే కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్గూడ లో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. . గూడ జనప్రియ హితోపియా వెనుకాల నిర్మాణంలో ఉన్న పీ జీ ఆర్ అపార్ట్ మెంట్ భవనం ఎనిమిదవ అంతస్థు పై పనిచేస్తున్న సాహు అనే కార్మికుడు ప్రమాదవశాత్తు క్రింద పడటంతో అక్కడిక్కడే మరణించాడు. సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 8195 కేసులు పరిష్కారం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 14(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8,195 కేసులు పరిష్కరించబడ్డాయి అని లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ %ం% జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత శనివారం తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల వారు రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకోవడం వల్ల ప్రశాంతంగా ఉండటానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఇందులో సివిల్ కేసులు 17, క్రిమినల్ కేసులు 8164, బ్యాంక్ ఫ్రీ లిటిగేషన్ కేసులు 4, మోటార్ వాహన ప్రమాద కేసులు 2, సైబర్ కేసులు 10 పరిష్కరించామని అన్నారు. కేసుల నుండి కక్షి దారుల నుండి మొత్తం రూ.63,69,410 వసూలు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్.రవికుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, ఎ.పి.పి.సంజన, సైబర్ క్రైమ్ సిఐ రాజు, న్యాయవాదులు, ఎస్సైలు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుంది: ఎమ్మెల్యే



వరంగల్ జూన్ 14, (ప్రభాత ఉదయం బ్యూరో): దేశంలో 11 ఏళ్ల మోదీ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని కొత్తగూడెం ఎమ్మెల్యే పూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హెటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరంతరం పేదల కోసం పోరాడే పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి ఒక గొప్ప వరం

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 14(ప్రభాత ఉదయం)సీఎం సహాయనిధి ఎంతో మంది నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. కేటిదొడ్డి మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శనివారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి లు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లు సుదర్శన్ రెడ్డి, వీరన్న, జమ్ములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, పీఏసిఎస్ వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు రఘు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, సిద్ధ రామప్ప, భీమ రాయుడు, శ్రీరాములు, రంగస్వామి, ఆనంద్ గౌడ, తూం కృష్ణ రెడ్డి, నరసింహారెడ్డి, కురుమన్న , చంద్రశేఖర్, మధు నాయకి, రాజేష్ ,శేఖర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, చెన్నారెడ్డి, గోవిందు, తిమ్మరాజు, ప్రవీణ్, పరశురాముడు , సురేష్ నాయక్, వెంకటేశ్వర్ గౌడ్, తిమ్మప్ప, రమేష్ నాయుడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



వరంగల్ జూన్ 14, ( ప్రభాత ఉదయం బ్యూరో): ప్రజలు,స్థానికుల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తూ, సమస్యల తో వచ్చిన వారి సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వారందరితో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడి వారి సమస్యలు విని, అధికారులకు తెలియజేయడం జరిగింది. శనివారం గాంధీభవన్లో ఏర్పాటుచేసిన ప్రజలతో ప్రజా ప్రతినిధుల ముఖాముఖి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని జంగా రాఘవ రెడ్డి పేరుకొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది. ప్రతి రోజు మంత్రులు లేదా ప్రజా ప్రతినిధులు ప్రజలకు గాంధీ భవన్ లో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తారనీ తెలిపారు. గత బిఆర్ఎస్ పాలన లో భూకబ్జాలు,స్కాం లు తప్ప ఇలాంటి ప్రజలకు అవసరం అయే కార్యక్రమాలు చేయలేదనీ, ఇదే గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి ప్రజా ప్రభుత్వం మధ్య ఉన్న తేడా అని అన్నారు. నేడు వచ్చిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిస్కారం చూపిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలోని ములుగు క్రాస్ రోడ్‌లో రోడ్డుపై గుంతలు!

## నిల్వ ఉన్న నీరు.. ఇబ్బందుల్లో వాహనదారులు



వరంగల్ జూన్, 14 (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని ములుగు క్రాస్ రోడ్ జంక్షన్ లో రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రధాన రహదారిపై మురుగునీరు చేరుతుండతో కుంట ను తలపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల వల్ల రోడ్డు వెడల్పు తగ్గి వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోతున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని విచారణ వ్యక్తం చేస్తున్నారు. నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని ఆటో డ్రైవర్లు పేర్కొంటున్నారు. ములుగు జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో వాహనాలు రాకపోకలు రద్దీ ఎక్కువగా ఉంటుంది. అలాగే ములుగు నుండి వచ్చే వాహనాలు వరంగల్ నగరానికి చేరుకోవడానికి అనుమకొండ డిపోకు వెళ్లడానికి ములుగు క్రాస్ రోడ్ ప్రత్యేక ప్రాధాన్యత ఉంది .ఇలాంటి రద్దీ ప్రదేశంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చే ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# కేంద్రం ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలి

## మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరిపి బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపాలి

### వామపక్ష పార్టీల, కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంఘాల డిమాండ్

జనగామ, జూన్ 14 (ప్రభాత ఉదయం) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు రచయితలు, మేధావులు డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చౌరస్తా లో అఖిలపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు రచయితలు, మేధావుల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ వ్యతిరేక నిరసన కార్యక్రమం అందరితో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం, వామపక్షాల ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేయాలని ఆదివాసులను, అడవి బిడ్డలను రక్షించాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అడవి సంపదను, కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టె కుట్రలో భాగంగా ఆపరేషన్ కగార్ ఉద్దేశమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను, అడవి బిడ్డలను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారన్నారు, ఇప్పటి వరకు దాదాపు 500 మందికి పైగా బూటకపు ఎన్కౌంటర్లు చేసి చంపరన్నారు. వెంటనే బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొరుగు దేశమైన పాకిస్తాన్ టెర్రరిస్టులను కాపాడడానికి శాంతి చర్చలు జరుపుతారు కానీ మన భారతదేశ పౌరులైన అడవి బిడ్డలను, ఆదివాసులైన మావోయిస్టులతో శాంతి చర్చలు ఎందుకు జరుపరని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపి వేసి దేశ ప్రజల్ని దేశాన్ని కాపాడాలని ప్రధాన డిమాండ్ తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరపాలని లేని ఎడల దేశంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్రం ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజా రెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ప్రముఖ న్యాయవాది సాదిక్ అలీ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, విరసం నాయకులు కోడం కుమారస్వామి, ప్రొఫెసర్ పన్నీరు రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ పాకాల వెంకన్న, కె.యాదగిరి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలమాకుల జితేందర్, జె. ఉపేందర్, తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శ్రీనివాస్, బి.లక్ష్మయ్య, బి ఆర్ ఎస్ కార్మిక నాయకులు నర్సింహాసిపిఐ నాయకులు చొప్పరి సోమయ్య, బెజగం ఎల్లయ్య, సిపిఐ దేవరుప్పుల మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య, బెజగం చెంద్రయ్య, సీపీఎం నాయకులు జోగు ప్రకాష్, రాపర్తి రాజు, బొట్ల శేఖర్, సుంచు విజయేందర్, పి.ఉపేందర్, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బన్సీ నాయక్, నీలం మోహన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల నర్సయ్య, చెంచారపు కరుణాకర్ రెడ్డి, బక్క శ్రీనివాస్, ఇస్మాయిల్, భాస్కర్ రెడ్డి, బనుక ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, స్టాలిన్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ కాగర్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమం లో మాట్లాడుతున్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహా రెడ్డి



## యోగతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

### ఈనెల 21న నిర్వహించబోయే యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలి

### కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, జూన్ 14 (ప్రభాత ఉదయం) యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత పాటు శారీరక దారుధ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 21వ తేదీన కూకట్ పల్లి లో నిర్వహించనున్న యోగ వేడుకలకు సంబంధించిన రివ్యూ సమావేశం శనివారం యన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పూర్తి చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా యోగా వేడుకలు సజావుగా సాగేందుకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కాంతారావు స్వయంగా పరిశీలించారు. కాగ నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా ప్రతియేటా కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున యువతి యువకులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యోగ గురువు, శివుడు తో పాటు శ్రీకర్ రావు, పద్మయ్య, పవన్, వినోద్ గౌడ్, రమేష్, బీచ్లో, బిజెవైయం వినోద్ అభియాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇండ్లు, ఇందిరమ్మ ఆశయానికి మరోసారి ప్రాణం పోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### బాపూజీనగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వరంగల్ జూన్ 14 ,(ప్రభాత ఉదయం బ్యూరో):ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితం మారుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని 47 వ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ బోడగుట్ట ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసి అధికారికంగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిరకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కలల రాజధాని ఇంద్రమ్మ రాజ్యం పునరుజ్జీవించిందని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరూ పక్కన పడిపోవద్దు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరినీ పరిశీలించి, నిజమైన అర్హులైన వారికి ఇళ్లు అందేలా అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా నియమిస్తున్నాం అని తెలిపారు. నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందనీ, అర్హులకే మొదట ప్రాధాన్యం ఇస్తామన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయ శ్రీ రాజాలీ,మాజీ కార్పొరేటర్ రాంబాబు,డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ నాయకులు మైస సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,దొంగల కుమార్ యాదవ్,తమ్మడి మానస మధు,చిలువేరు విజయ భాస్కర్,గరిగే శివ,దువ్వ రాజులు,కొమురవెల్లి రమేష్,తిరుపతి శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్,మాతంగి స్వామి,దార్ల రాజకుమార్, సల్లూరి నాగేశ్వరరావుకొంకటి శరత్ కాలేశ్వరం రేణుక మాలతి కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయుల కాలం నుండి భద్రకాళి ఆలయం చెరువుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్



వరంగల్ జూన్ 14 ,(ప్రభాత ఉదయం బ్యూరో):కాకతీయుల కాలం నుండి భద్రకాళి అమ్మవారి ఆలయం, చెరువుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం భాస్కర్ అన్నారు. శనివారం భద్రకాళి చెరువు వద్ద జరుగుతున్న చెరువు కూడికతీత పనులను పలువురు కార్పొరేటర్లు , బి ఆర్ఎస్ నాయకులు కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున పూడికతీత పనులు పూర్తి చేయాలని అన్నారు. ముందుగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారు ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## వైద్యవిద్య ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన కొత్తకోట విద్యార్థి కొండ ఐశ్వర్య

### ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో వైద్య సీటు సాధించిన ఐశ్వర్య

### కొండ ఐశ్వర్యం అభినందించిన నాయకులు, బంధువులు



కొత్తకోట, జూన్ 14(ప్రభాత ఉదయం) వైద్య కోర్సు నీట్ 2025 మెడిసిన్ ఎంట్రన్స్ ఫలితాలలో కొత్తకోట పట్టణానికి చెందిన కొండ క్రాంతి కుమారి, కొండ శ్రీనివాస్ రెడ్డి ల కుమార్తె కొండ ఐశ్వర్య 720 కి గాను 600లి మార్కులు సాధించి 99.93 పర్సెంటైల్ తో జాతీయ స్థాయి ఈ డబ్ల్యూ ఎస్ కోట లో 97 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఐశ్వర్యను అభినందించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యుఎఫ్ కోట ఓసి సామాజిక వర్గంలో పేదలకు ఎంతో న్యాయం జరిగిందని బిజెపి నాయకులు వెల్లడించారు.



## ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా 10 వేల పండ్ల, మొక్కల పంపిణి

### పండ్లు మొక్కలను పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, జూన్ 14 (ప్రభాత ఉదయం) ఆపరేషన్ సిందూర్లో భారత సైన్యం విజయానికి సూచికగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్స్ లో వాసుదేవుడు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, జస్టిస్ భవానీ ప్రసాద్, మిరియాల రాఘవ రావు, వాకాడ తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, అంధే శ్రీరామ్ మూర్తి, యర్రా ఆనందరావు, దాసరి రంగారావు, మోటెపల్లి భరత్, హెచ్న్ మూర్తి, వుచా రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఉచితముగా 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినీ ఇచ్చే కార్యక్రమాలు అని, ఇంకా మరేన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలి అని వాసుదేవుడు (జి హెచ్ ఎల్) మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్" కు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, మెగా అభిమానులు తధితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్ష ఏ.వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 14(ప్రభాత ఉదయం)జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా గత నెల మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. నాడు దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రిత్యా సమ్మె వాయిదా వేశామని, జూలై 9 2025 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంఘం పెట్టుకునే హక్కు సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కు కనీస వేతనాల హక్కు బేరసారాలు ఆడే హక్కు వంటి అనేక హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతులను భూముల నుండి వెళ్లగొట్టి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బడ్జెట్లో నిధులలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు కూడా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు సమావేశంలో సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఈశ్వర్ పాల్గొన్నారు.



## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### పగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తా

### ఆవు దూడ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.... అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు

కూకట్‌పల్లి, జూన్ 14 (ప్రభాత ఉదయం) ప్రగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో ఆవు దూడ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్టి పల్లి విజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 సొసైటీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో మాచర్ల విష్ణు ముందంజలో దూసుకుపోతున్నాడు. శనివారం సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రగతి నగర్ లో ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మా వెన్నంటి తిరిగే మీకే మా ఓటు వేసి గెలిపిస్తామని ఓటర్లు మాచర్ల విష్ణుకు హామీ ఇచ్చారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రగతి నగర్ 1 కాలనీ అభివృద్ధి పథంలో నడవాలి అంటే ఆవు దూడ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే కాలనీలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ప్రగతి నగర్ 1 కాలనీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతారు అని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, రఘుగౌడ్, శంకర్ రావు, శ్రీనివాస్, బాలరాజు, వాణి, బ్రహ్మం, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్‌పల్లి, జూన్ 14 (ప్రభాత ఉదయం) ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శాస్త్రి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్ లో స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమస్యలపై పర్యటించారు. పర్యటనలో భాగంగా కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ కూలింది అని, కొన్ని చోట్ల చిన్న చిన్న డ్రైనేజ్ పైపులు లీక్ అవుతున్నాయని స్థానిక నాయకులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ త్వరలో అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కుతాడి రాములు, శివ శంకర్ గౌడ్, బద్రి శంకర్, ప్రవీణ్, ఎర్ర నర్సయ్య, విశ్వనాథ్ పాల్గొనారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608